గురుర్బ్రహ్మ

ధూళి వెంకటప్పా



రాత్రి కురిసిన భారీ వర్షానికి ఆ మురికివాడ బురదతో మరింత రోతగా తయారైంది. పెంట కుప్పల మీద పడి ఊర పందులు రాసలీలా విలాసాలు సాగిస్తున్నాయి. మురికి నీటి గుంటల్లో దోమలు పెట్టిన గ్రుడ్లు బాల భాస్కరుని లేత కిరణాలకి మిల మిలా మెరుస్తున్నాయి.

శరీరంపై ఏ ఆచ్ఛాదన లేని పసి పిల్లలు ఆ నీట్లో రాళ్ళు విసురుతున్నారు. మురికి నీరు ఉవ్వెత్తున ఎగురుతూ వుంటే కేరింతలు కొడుతున్నారు. దోమలు ఝుమ్మంటున్నాయి

అదో లోకం కూలీ నాలి చేసుకునే జనం, బీదా బిక్కీ బ్రతికే ప్రపంచం. వారి స్థితిగతులను కనుక్కునే నాథుడే లేడక్కడ.

శరవేగంతో దూసుకొస్తున్న జీపు ఆ వాడలో కొచ్చి తక్కున ఆగింది.

పిల్లలు ఆటకు స్వస్తి చెప్పి జీపు చుట్టూ చేరారు.

ఫుల్ యూనిఫారంతో పోలీసు ఇన్స్పెక్టరు క్రిందికి దిగి నల్ల కళ్ళద్దాలలోంచి నలువైపులా కలియజూసాడు.

బావి దగ్గర నీళ్ళు తోడుకుంటున్న పడతులు భయంతో బిడియంతో కుండలు తీసుకుని పాకల్లోకి పరుగులు తీసారు.

ఆ దారంట పోతున్న మరో ఆసామి పోలీసు ఆఫీసర్ని యగాదిగా చూసాడు కాలుతున్న చుట్ట పీకను నోట్లోంచి బయటకు తీస్తూ.

"రామం మాష్టారెక్కడుంటున్నారో నీకు తెలుసా?"

ఇన్స్పెక్టరు ప్రశ్నకు తెలుసునన్నట్లుగా తలూపి "అదిగో ఆ మర్రిసెట్టుకాడ కానొచ్చే పాకలో" అన్నాడా వ్యక్తి.

జీపు అక్కడే విడిచిపెట్టి నడుచుకుంటూ ముందుకు సాగాడు ఇన్స్పెక్టరు.

పోలీసోడి రాకకు కారణం తెలియని ఆ చుట్ట పీక ఆసామి అతడు వెళుతున్న వైపు కన్నార్పకుండా చూస్తూ నిలబడిపోయాడు.

మర్రి చెట్టు ప్రాంతం కాస్త శుభ్రంగా వుంది. ముంగిట్లో రంగవల్లులు కానవస్తున్నాయి. అక్కడ ఒక చిన్న కమ్మరిల్లు గట్టిగా గాలి వీస్తే పడిపోయేటట్లుగా వుంది. దాని ముందు రెండు కుక్క పిల్లలు కూర్చుని కుయ్ కుయ్ మంటూ బలహీనంగా మొరుగుతున్నాయి.

పోలీసు ఇన్స్పెక్టరు బూట్లు విప్పి, కళ్ళజోడు తీసి జేబులో పెట్టుకుంటూ లోపలకు చూసాడు-

"పరిత్రాణాయ సాధూనాం వినాశాయ చదుష్కృతామ్
ధర్మ సంస్థాపనార్థాయ సమ్భవామి యుగేయుగే

సర్వాంతర్యామి అయిన భగవంతుడు ఈ భూమి మీద అవతారాలెందుకు దాల్చవలసి వస్తోందో ఈ శ్లోకాన్నిబట్టి మనకు చక్కగా విదితమౌతుంది. ఎప్పుడు ధర్మానికి హాని కలుగుతుందో, అధర్మం పెచ్చు పెరిగిపోతుందో ఆయా సమయములందు నేను దుష్ట శిక్షణా, శిష్ట రక్షణా ధర్మ సంరక్షణార్థం అవతారమెత్తుతాను అన్నాడు శ్రీకృష్ణ భగవానుడు. ఈ అవతారాలన్నీ మానవుని బోధ కొరకై పరమాత్ముడు చేసిన లీలలు".

భగవద్గీతోపన్యాసం చేస్తున్న ఆ వ్యక్తిని చూసి నివ్వెరబోయాడు. పచ్చటి శరీర ఛాయ, నల్లటి గెడ్డం, నుదుట తిలకం, చేతులపై విభూతి రేఖలు, మెడలో రుద్రాక్షమాల వున్న ఆ వ్యక్తి 'రామం మాష్టారేనా?' అన్న సందేహం కలిగింది.

"నమస్కారం మాష్టారూ!"

సుపరిచిత కంఠం కర్ణభేరిని తాకడంతో గీతా పఠనం ఆపి ఆ వచ్చిన వ్యక్తిని పరిశీలనగా చూసాడు

పోలీసు ఆఫీసర్ని చూసి అక్కడ కూర్చుని గీతామృతాన్ని ఆస్వాదిస్తున్న కొంత మంది లేచి వెళ్ళిపోయారు.

"నేను మాష్టారు... మీ శిష్యుడు శేషు" చేతులు జోడించాడు ఇన్స్పెక్టరు.

వెంటనే స్ఫురణకు వచ్చింది. పది సంవత్సరాల క్రితం తన వద్ద చదూకున్న విద్యార్థి అని గుర్తు పట్టగలిగాడు.

అంతే, గతం కళ్ళముందు మెరుపులా మెరిసింది.

* * *

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో లెఖ్ఖలు మాష్టారుగా అపాయింటయ్యాడు రామం.

ఆ వూరు చిన్నదేగాని రాజకీయాలకు మాత్రం పెద్దదే. అసూయా ద్వేషాలు ఆ వూరి ప్రజల సొత్తు. కక్షలు కావేశాలు పుట్టుకతో వచ్చిన లక్షణాలు. మూర్ఖత్వం వాళ్ళ వూపిరి. నిందారోపణలు వారి హాబీ.

రామానిదదో విధమైన మనస్తత్వం రాజకీయాలంటే పడవు. మిత భాషి. తన పనేమో

తనది. అవసరమున్నంత వరకే తప్ప ఎవ్వరితోను అధిక ప్రసంగం చేయడు. ఒంటి గట్టు రామలింగంలా వున్న అతడిని వాదాలలో దించాలని, పేకాటలో కూర్చోబెట్టాలని శత విధాలా ప్రయత్నించి విఫలులయ్యారు తోటి ఉపాధ్యాయులు.

ఆ వూళ్లో సరియైన వసతి సౌకర్యం లేనందున ప్రక్క వూర్లో కాపరం పెట్టాడు రామం. బడిలో ఖాళీ దొరికినప్పుడెల్లా పేపర్లు దిద్దుకోవడమో, కాంపోజిషన్లు చూడడమో చేసేవాడు. సాయంత్రం ఐదయేసరికి బస్సెక్కి వెళ్ళిపోయేవాడు.

ఓ రోజు ఆ వూరి రచ్చ బండ దగ్గర గ్రామస్థుల చర్చలో రామం మాష్టారి ప్రసక్తి కూడా వచ్చింది.

"ఈ మధ్య మన బళ్లో కొత్త మాష్టర్ని ఏసారంట నీకేమైనా తెలుసా?" శేషాద్రి ప్రశ్న.

శేషాద్రి అంటే ఆ వూళ్లో కలిమి, పలుకుబడి వున్న వార్డు మెంబరు.

తెలీదన్నట్లు ముఖం పెట్టాడు నాగరాజు.

నాగరాజు ఆ వూరి మోతుబరి. అంతే కాదు పదిహేను సంవత్సరాల నుండి పోటీ లేకుండా ఆ గ్రామ సర్పంచిగా కొనసాగుతున్నాడు. పేరుకు తగ్గట్టే పగ అతడి ప్రవృత్తి. చెప్పుడు మాటలు వినే చెడు అలవాటు కూడా వుంది.

"అప్పుడే రెండు నెలలు అవబోతూ వుంటే"

"ఏ బడి పంతులొచ్చినా ప్రెసిడెంటుగార్ని కలుసుకోవడం, మంచి చెడు మాట్లాడుకోవడం రివాజు. మిమ్మల్ని ఇంత వరకు కలవకపోవడం

"అమ్మ"

వేధించినా బాధించినా
శపించడం తెలియని
పట్టి వెర్రి బాగులమ్మ –
జీవన తరుశాఖాగ్రంపై
అమిత సహనంతో కూర్చుని
కడుపుతీపి రాగాలను
ఆలపించే కోకిలమ్మ-

–వీరపల్లి వీణా వాణి

గురుర్బ్రహ్మ

ఆశ్చర్యమే" ఒక వుపాధ్యాయుని ఉవాచ.

"వాడు మీకాడకెందుకొస్తాడు. నేనెదుట పడ్డా ముఖం చాటేసుకుపోతే. ఓ నమస్కారం పారేస్తే ఆడి సొమ్మేం పోయిందవి" అక్కసుగా పలికాడు మల్లునాయుడు

మల్లు నాయుడు నాగరాజు కుడి భుజం

"ఒరే ఈరయ్యా!"

గంభీరమైన నాగరాజు పిలుపుకు చేతులు కట్టుకు నిలబడ్డాడు ఈరిగాడు.

"మనం పిలిసామని సెప్పి ఆ పంతుల్ని ఈడకు తోలుకురా" ఆజ్ఞాపించాడు నాగరాజు.

"ఆడీ వూళ్లో ఉంటేనా?" అన్నాడు మెంబరు.

"హెడ్ క్వార్టర్సులో వుండకపోవడం చాలా అఫెన్సు" అగ్నికి ఆజ్యం పోసాడు మరో వుపాధ్యాయుడు.

సాయంత్రం పూట గ్రామస్థులతో పాటు కొందరు ఉపాధ్యాయులు కూడ అక్కడకు చేరి వారి సంభాషణలో పాల్గొనడం వారి అలవాటు.

"ఇంతకూ ఊళ్లో వుండకపోడానికి కారణ ఏటంటా?"

"మనమన్నా, మన వూరన్నా ఆడికో లెక్కేటి?" అన్నాడు శేషాద్రి.

"మీ అందరి మాటలు ఇంటుంటే ఆడికి తల బిరుసని తెలుస్తూనే వుండాది. మనల్ని కాదని ఆడెంత కాలం మన వూర్లో మనగలుగుతాడు"

నాగరాజు మాటలకు గంగిరెద్దుల్లా తలలు వూపారంతా.

ఇలా అకారణంగా ఆ వూరి పెద్దలకి, తోటి ఉపాధ్యాయులకి కూడా అయిష్టుడయ్యాడు రామం

నాగరాజుగారబ్బాయి శేషు ఎనిమిదవ తరగతి చదూతున్నాడు తండ్రికి రామం మాష్టారిపై కోపం వుందని గ్రహించి కావాలని క్లాసుకు ఆలశ్యంగా వచ్చాడు

"ఫస్టు వార్నింగుగా నిన్న రోజు లోపలకు పంపిస్తున్నాను రేపటి నుండి లేటవడానికి వీల్లేదు"

రామం మాష్టారి మాటలకు తల ఎగరేసుకుంటూ

APL ఎ.పి. లైటింగ్స్ వారి విశిష్ట ఉత్పత్తులు ...

★ బల్బులు
★ ఫ్లోరసెంట్ ట్యూబులు
★ ఫిట్టింగులు
★ చోకులు, స్టార్టర్లు.....



నమ్మకానికి, నాణ్యతకు, సరసమైన ధరకు, సాటిలేనివి

నిజమే! అందమైన గృహానికి మరింత శోభ కూర్చే అలంకారం !!

ఆంధ్రప్రదేశ్ లైటింగ్స్ లిమిటెడ్
(ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషన్‌కు అనుబంధ సంస్థ)
నారాయణగూడ, హైదరాబాదు-29.

నిర్లక్ష్యంగా వెళ్ళి సీట్లో కూర్చున్నాడు శేషు.

మరో రోజు హోం వర్కు చేయలేదేమని శేషుని గదమాయించారు రామం మాష్టారు.

"నా ఇష్టం" అన్నాడు శేషు.

అతడి సమాధానానికి అవాక్కయిపోయిన రామం మాష్టారు వెంటనే తేరుకుని, "ఏమిటా తలబిరుసు సమాధానం" అన్నారు కోపంగా.

"నేనెవర్నో తెలిస్తే మీరట్లా మాట్లాడరు"

"నువ్వు నా శిష్యుడివి. నేను నీకు గురువుని గురువు పట్ల శిష్యుడు విధేయత ప్రకటించడం వాడి కర్తవ్యం.

"మా నాన్న వూరు సర్పంచని తెలీనట్టుంది" శేషు మాటలకి పిల్లలంతా నవ్వారు.

శేషు ప్రవర్తన గురించి ప్రధానోపాధ్యాయులకు చెప్పి వాడిమీద సరియైన క్రమశిక్షణ చర్య తీసుకోమని కోరారు రామం మాష్టారు.

అతడి మాటలు విని ఓ వెకిలి నవ్వు నవ్వారు హెడ్‌మాష్టారు.

ఆ నవ్వులోని అంతర్యం అర్థంగాక అయోమయంగా చూసారు రామం మాష్టారు.

"తరగతి ఉపాధ్యాయుడుగా పిల్లల్ని అదుపులో పెట్టడం చేతగాక నన్ను యాక్షన్ తీసుకోమని అడగడానికి మీకు సిగ్గు వేయడం లేదూ" అన్నారు హెడ్ మాష్టారు ఎగతాళి చేస్తున్నట్టుగా.

ఆ రోజు అతని మనసంతా గజిబిజిగా తయారైంది. ఒకప్పుడు ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రంగా పరిగణించబడేది. గురువు దైవంగా పూజింపబడేవాడు. శిష్యులు ఎంతో నమ్రతగా వుండి గురు శుశ్రూష చేస్తూ జ్ఞానోపార్జన చేసుకునేవారు. రాను రాను అట్టడుగుకు దిగజారిపోతున్న గురు శిష్య సంబంధం దాని కనుగుణంగా మారిపోతున్న వుపాధ్యాయుల ప్రవృత్తి గమనిస్తూ వుంటే తన వృత్తి మీద తనకే గౌరవం సన్నగిల్లిపోతోంది. ఉపాధ్యాయుని స్థితి ఇలా దిగజారిపోవడానికి కారణం ఎవరు? తోటి వుపాధ్యాయులా? సమాజమా? రాజకీయాలా?... సమాధానం దొరకలేదతడికి. ఏది ఏమైనా ముక్కుకు సూటిగా పోయే వ్యక్తి ఈనాడు ఈ పనికి అనర్హుడు.

శేషు వల్ల తరగతిలోని మిగతా విద్యార్థులలో కూ క్రమ శిక్షణ లోపించింది. మరి ఆ వూళ్ళో పని చేయలేక బదిలీ కోసం విశ్వ ప్రయత్నం చేసారు రామం మాష్టారు. కాని అక్కడ కూడా చుక్కే ఎదురైంది.

మరో రోజు....

రామం మాష్టారు పిల్లల నోట్సులు చెక్ చేస్తున్నారు.

అందరితోపాటు శేషును కూడా నోట్సు చూపించమని అడగక తప్పలేదు.

"మమ్మల్ని ఇది చూపించు, అది చూపించు అని వేధించుకు తినటానికి కాదు ప్రభుత్వం మీకు జీతాలిచ్చేది"

పిట్ట కొంచెం కూత ఘనంలా వున్నాయి శేషు మాటలు. వాడి మాటలకు మిగిలిన పిల్లలంతా గొల్లుమని నవ్వారు.

ఇవి వాడంటున్న మాటలు కావు. వెనుక నుండి అనిపించే మాటలని అర్థమైపోయింది రామం మాష్టారికి.

"నువ్వు విద్యార్థివి. నేను గురువును, నేను చెప్పినట్టు నడుచుకోవడం నీ ధర్మం. వినయం లేని విద్య రాణించదు" అన్నారు వాడినింకా మార్చే ప్రయత్నంలో.

"నేను నోట్సు రాయలేదు, రాయను" అన్నాడు నిర్మొహమాటంగా.

శేషు మాటలకు మళ్ళీ నవ్వారు విద్యార్థులు.

దాంతో అతని అహం దెబ్బ తింది. సహనం కోల్పోయి ఉద్రేకంతో రెండు లెంపకాయలు కొట్టారు. దాంతో అతడు స్పృహ తప్పి పడిపోయాడు.

ఇదంతా నాగరాజు ఆడిస్తున్న నాటకమని తెలియని రామం మాష్టారు స్పృహ కోల్పోయిన శేషుని చూసి భయపడిపోయారు. మాష్టర్లంతా చేరారు. తలో కరూ తలో రకంగా మాట్లాడారు.

ఊళ్ళోకి కబురెళ్ళింది. గ్రామస్తులు గుమిగూడారు.

నాగరాజు రామం మాష్టారిపై చేయి చేసుకోవడమేగాకుండా చాట భారతమంత పిటీషను వ్రాసి ఉపాధ్యాయులందరి చేత సంతకాలు చేయించి జిల్లా విద్యాశాఖాధికారి గారికి, మేనేజ్‌మెంట్‌కు పంపించాడు.

తత్ఫలితంగా అతడి వుద్యోగం వూడింది. పదిమందీ నవ్వారు, హేళన చేసారు. వెక్కిరించారు, కక్ష తీర్చుకున్నామని విర్రవీగారు, ఇలా ఆ వూరి నుండి పిచ్చి కుక్కను తరిమేసినట్టు తరిమేసారు.

* * *

"నన్ను క్షమించగలరా మాష్టారూ!" రామం మాష్టారి పాదాలను స్పృశించాడు శేషు.

"క్షమా గుణం గురువుకి ఎప్పుడూ వుంటుంది నాయనా. శిష్యుడెంత ఆకతాయివాడైనా వాడిలో మార్పు రావాలని, వాడు వృద్ధిలోకి రావాలనే ఏ గురువైనా కోరుకుంటాడు. నువ్వింతవాడవైనందుకు నాకెంతో గర్వంగా వుంది బాబూ!" చమర్చిన నేత్రాల్ని చేత్తో తుడుచుకుంటూ అన్నారు రామం మాష్టారు.

"నేనింతవాడినవడానికి కారణం మీరే మాష్టారు. ఆనాడు అజ్ఞానంలో మీ వ్యతిరేకుల మాటల్ని విని మిమ్మల్ని ఎదిరించాను. మీ వుద్యోగం పోయి ఆ వూరు విడిచి పెట్టి వెళ్ళిపోయాక నాకు కను విప్పు కలిగినట్టయింది. నాలో ఎనలేని మార్పు వచ్చింది. నేను చేసిన తప్పు నాకర్థమైంది. మిమ్మల్ని ఎలాగైనా కలుసుకుని క్షమించమని అడగాలనిపించింది. మీ గురించి ఎంత వాకబు చేసినా మీ జాడే కరువైంది. ఆనాటి నుండి బుద్ధిగా చదువుకోవడం ప్రారంభించాను. బి.ఎ. పాసయ్యాను. పోలీసు ట్రైనింగుకు వెళ్ళాను, ఇప్పుడు నన్నీ వూళ్ళో యస్.ఐ.గా పోస్టు చేసారు. మీరీ వాడలో వుంటున్నట్టు సత్యం చెప్పాడు ప్రప్రథమంగా, మీ ఆశీర్వాదం పొందాలని పరుగు పరుగున మీ దగ్గర కొచ్చాను".

"చాలా సంతోషం నాయనా"

"మాష్టారూ! అమ్మగారు కనిపించరేం!... పిల్లలు ఎక్కడికైనా, వెళ్ళేరా?" నలువైపులా దృష్టి సారించాడు శేషు. ఆ ఇంట్లో మాష్టారు తప్ప మరెవరూ కనిపించకపోవడంతో.

"వెళ్ళిపోయింది".

"ఎక్కడికి?"

"ఎక్కడికేమిటి చూస్తున్నావుగా నా వునికి ఇలాంటి వాడితో జీవితాన్ని పంచుకోవాలని ఏ స్త్రీ కోరుకుంటుంది? అందుకే తనకు నచ్చినవాడితో వెళ్ళిపోయింది"

"అమ్మగారలాంటి పని చేసారంటే నమ్మలేకపోతున్నాను"

"ఈ పుడమిపై మనిషికి మనిషికి వున్న సంబంధం ఇచ్చి పుచ్చుకోవడమే. ఇవ్వలేనప్పుడు పుచ్చుకునే అర్హతను కోల్పోతాడు. ఆమె చేసిన పనికి నాకూ కోపం వచ్చింది. నిదానంగా ఆలోచిస్తే ఆమె తప్పేమీ లేదనిపించింది. మా పరిస్థితులే ఆమె చేత అలా చేయించాయి. అందుకే నా కోపం మీదే కోపం తెచ్చుకున్నాను. మానవుడు తను చేసుకున్న కర్మలననుసరించే పుట్టడం, పెరగడం, నశించడం జరుగుతోంది. బ్రతుకులో మాధుర్యం కోసం

ఆంధ్రసచిత్రవారపత్రిక

పాఠకులకి మరో సరికొత్త శీర్షిక

చిన్నారి బాలల దీన గాథలు

మన భారతీయ సంస్కృతిలో పసి పిల్లలని దైవ స్వరూపులుగా భావిస్తారు. వారిపట్ల అంతులేని ప్రేమాభిమానాలని ప్రదర్శిస్తారు. వారిపై అత్యాచారాలు జరగటం అన్నది పూర్వం ఎంతో అరుదుగా ఉండేది. కానీ ఇటీవల పరిస్థితి కొంత మారింది. ముక్కుపచ్చలారని చిన్నారి బాలలని వెట్టిచాకిరీకి వాడుకోవటం, వారి బంగారు భవిష్యత్తుని మొగ్గలోనే తుంచివెయ్యటం జరుగుతున్నది. చిన్న పిల్లలని అత్యంత ప్రమాదకరమైన వృత్తులలో, పనులలో అతి తక్కువ వేతనానికి నియమించటం జరుగుతున్నది. వారు ప్రమాదాలకి గురై మరణించటమో, శాశ్వతంగా వికలాంగులై పోవటమో జరుగుతున్నది. ఎందరో పసివారు పెద్దల నిరాదరణ కారణంగా అనాథ శరణాలయాల పాలవుతున్నారు. తలి దండ్రుల నీడలో ప్రేమాభిమానాలతో పెరగవలసిన ఆ వయసులో వారు పెద్దల నిరాదరణకి, క్రౌర్యానికీ దారుణంగా గురవుతున్నారు. అద్దంలాంటి స్వచ్ఛమైన వారి లేత మనస్సులపై అటువంటి అకృత్యాలు తీవ్ర ప్రభావాన్ని చూపిస్తాయి. భవిష్యత్తులో వారేవిధంగా మారతారో, వారి మనః ప్రవృత్తులు ఏ విధంగా ఉంటాయన్నది ఊహించటం కష్టం.

పసి పిల్లలపై జరుగుతున్న ఈ దారుణాలకి గల కారణాలని, వాటిని నివారించే పరిష్కార మార్గాలని చర్చించే సహేతుకమైన రచనలని పంపవలసిందిగా పాఠకులని కోరుతున్నాము.

పరిశీలనకి పంపే రచనలు స్వంత రచనలై ఉండాలి. ఒక అరఠావు పేజీ మించకుండా కాగితానికి ఒకవైపే రాసి పంపాలి. రాసిన వారి పేరు, పూర్తి చిరునామా వ్రాత ప్రతిపై స్పష్టంగా రాయాలి. రచనతోపాటు అది రాసిన వారి ఫొటో కూడా జతపరచి పంపవచ్చు. ప్రతి రచనతో కింద ఇచ్చిన కూపన్ జతపరిచి పంపాలి.

ప్రచురణకి స్వీకరించిన రచనలని అవి రాసిన వారి ఫొటోలతో (పంపి ఉంటే) వీలువెంబడి ప్రచురిస్తాము. ప్రచురణకి స్వీకరించని రచనలని తిప్పి పంపగోరేవారు స్వంత చిరునామాకల, తగినన్ని తపాలాబిళ్లలు అతికించిన కవరు జతపరిచి పంపవలసి ఉంటుంది. వాటిపై ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలూ జరుపబడవు. ప్రచురించిన ప్రతి రచనకూ పారితోషికం ఉంటుంది.

పాఠకులు తమ రచనలని "చిన్నారి బాలల దీన గాథలు" శీర్షిక పేర సంపాదకుడు, ఆంధ్ర సచిత్ర వారపత్రిక, గాంధీనగరం, విజయవాడ–520003 అనే చిరునామాకి పంపాలి.

–సంపాదకుడు

కూపన్

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

చిన్నారి బాలల దీన గాథలు

రచన పంపిన వారి పేరు :..

పూర్తి చిరునామా :..

....

....

పిన్ కోడ్ :

గురుర్బ్రహ్మ

ప్రేమతో అనేక బంధాలేర్పరచుకుంటాడు పోయేటప్పుడు కట్టుకున్న భార్య గుమ్మం వరకు, కన్న కొడుకు కాటి వరకే సాగనంపుతాడని తెలుసుకోలేకపోతాడు" అన్నారు రామం మాష్టారు.

అతని పలుకుల్లో వైరాగ్యం, నైరాశ్యం మిళితమై వున్నాయి.

"మాష్టారూ! నాదో చిన్న కోరిక" ఆశగా చూసాడు శేను.

ప్రశ్నార్థకంగా ముఖం పెట్టారు మాష్టారు.

"మరేం లేదు. చెప్పుడు మాటలకు చెవులొగ్గి మా వూరి జనం ఒక మంచి ఉపాధ్యాయుణ్ణి పోగొట్టుకున్నారు. బడిలో చదూకుంటున్నారన్న మాటేగాని ఎవ్వరికీ ఒక అక్షరం ముక్క కూడా రావడం లేదు. ఎంతో మంది మాష్టర్లు వస్తున్నారు. బదిలీల మీద వెళ్ళిపోతున్నారు. బాధ్యతతో పిల్లల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని చదువు చెప్పే టీచరే కరువయ్యారు. ఈనాడు విద్యా సంస్థలు రాజకీయాలలో పడి మసైపోతున్నాయి. అందుకే మా వూళ్లో ఒక కాన్వెంటు టైపు స్కూలొకటి ప్రారంభించాలని తలపెట్టాను. దానికి మీరే సారథ్యం వహించాలి. మీ పాలనలో విద్యార్థులు క్రమ శిక్షణతో మెలుగుతారన్న నమ్మకం నాకు వుంది. అంతే కాదు నా వల్ల మీకు జరిగిన అన్యాయానికి ఈ విధంగానైనా ఋణం తీర్చుకుని కాస్త మనశ్శాంతిని పొందనీయండి" మాష్టారి చేతులు పట్టుకుని ప్రాథేయపడుతున్నట్లుగా అన్నారు శేను.

"ఇప్పుడు నా రాత నా చేతుల్లో లేదు బాబూ!" వేదాంతిలా అన్నారు రామం మాష్టారు.

"ఔను మాష్టారు, మీరెలా వస్తారు?... మా వూరి వాళ్ళంతా మిమ్మల్ని పిచ్చి కుక్కను కొట్టినట్టు తరిమి తరిమికొట్టారు. మరి మీరా ఛాయలకు కూడా రాలేరని నాకు తెలుసు ఐనా...."

"నాకు మీ వూరి మీద కక్ష లేదు. ఎవ్వరి మీద ద్వేషమంతకన్నా లేదు. నేను సర్వం పోగొట్టుకున్నవాణ్ని. అలా అని నాకు నేనుగా ఎక్కడికీ వెళ్ళలేను. నా చుట్టూ వున్న ఈ బడుగు జీవులు నన్ను వెళ్ళనివ్వరు. ఒక మంచికైనా చెడుకైనా నేను వాళ్ళకు కావాలి. వాళ్ళ శ్రేయస్సు నాకు కావాలి. అందుకే ఈ గీతా పఠనం. మా మధ్య పెన వేసుకున్న ఈ బంధాన్ని త్రెంపే శక్తి నీకే కాదు, ఆ భగవంతుడికి కూడా లేదు.

మాష్టారి మాటలకు మూగవాడయ్యాడు శేను. మౌనంగా గురువుగారి పాదాలను స్పృశించాడు.

ఉన్నతమైన భావాలు, ఉత్కృష్టమైన వ్యక్తిత్వంతో మూర్తీభవించిన మాష్టార్ని చూస్తూ వుంటే దేవుడు ప్రత్యక్షమైనట్లుగా అనుభూతిని పొందాడు.

రామం మాష్టారిలాంటి మహా మనీషికి అన్యాయం చేసిన తనకు, తన వూరి ప్రజలకు మరి నిష్కృతి లేదని అతడి హృదయం ఘోషిస్తోంది. □